


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి ...

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 03


## భూ భారతితో అనేక
# భూ సమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్ :**
భూ సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని షార్ప్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కొత్త చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అధికారులు కొత్త చట్టంపై అవగాహన కల్పిస్తున్న దానిపై రైతులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఈ సందర్భంగా రైతులు వారి వారి సమస్యలను కలెక్టర్కు విన్నవించగా పరిష్కార దిశగా పలు సూచనలు సలహాలు చేశారు. భూభారతిలో అనేక భూ సమస్యలకు పరిష్కారం తహసీల్దార్, జిల్లా కలెక్టర్ పరిధిలోనే సమస్యలను తీర్చే విధంగా నియమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వీటిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ఇచ్చోడ మార్కెట్, చైర్మన్ సత్యవతి,ఆర్డిఓ వినోద్ కుమార్,తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎండలు మెండుగా
# ఈతకొలనులు నిండుగా

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ నందు క్లబ్ హౌస్‌లో గల స్విమ్మింగ్ పూల్ వేసవి కాలం,చిన్నారులందరికీ సెలవులు ఉండడంతో ఈత కొలను నిండుగా విద్యార్థుల తో నిండి పోయినది. ఈతకొలను సమయము ఉదయం 6:30 నుంచి 10:30 వరకు అలాగే సాయంత్రం 4:30నుండి 8:30 గంటలకు





బ్యాచ్‌ల వారీగా శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని శిక్షకులు తెలిపారు. ఈతతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇందులో హృదయ ఆరోగ్యానికి మేలు చేయడం, బరువు తగ్గడం, కండరాల బలం పెంచడం,శ్వాస నియంత్రణను మెరుగుపరచడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం , నిద్ర నాణ్యతను మెరుగుపరచడం వంటివి,ఈతతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు. ఈత హృదయ స్పందన రేటును పెంచుతుంది, ఇది గుండె, ఊపిరితిత్తులను బలంగా చేస్తుంది, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని,ఈత కేలరీలను కాల్చడానికి ఒక మంచి మార్గం, ఇది బరువు తగ్గడానికి లేదా నిర్వహించడానికి సహాయపడుతుందని,ఈత అన్ని కండరాలకు వ్యాయామం అందిస్తుందని, ఇది కండరాల బలం, ఓర్పును పెంచుతుందని, ఈత శ్వాస తీసుకోవడం,ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఇది శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారికి సహాయపడుతుందని,ఈత మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని,మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది,మంచి నిద్రను ప్రోత్సహిస్తుందని,ఈత కీళ్లపై తక్కువ ఒత్తిడిని కలిగిస్తుందని ఇది కీళ్ల నొప్పులు మరియు కీళ్ల నొప్పులతో బాధపడేవారికి మంచి వ్యాయామం అని,ఈత మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది, ఇది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని శిక్షకులు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల గుండెల్లో
# గూడు కట్టుకున్న- ఎ పి ఓ

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్**
మండలంలో ఏపిఓ గా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన ఠాకూర్ గోవర్ధన్ సింగ్ ను డబ్బా గ్రామపంచాయితీ కార్యదర్శి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పని ప్రదేశంలో ఘనంగా సన్మానించారు. ఎండను సైతం ఆకలిని సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు మిసాటికి ఎవరు రారు అంటూ మమ్మల్ని వదిలిపెట్టి వెళ్ళడం బాధగా ఉందని స్థానిక ఉపాధి కూలీలు బాధపడ్డ విధానం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఉపాధిహామీ పథకంలో డబ్బా గ్రామపంచాయితి ప్రజలతో వారికి ఉన్న ఆత్మీయ బంధాన్ని పెంచుకున్న తీరు ఉపాధి హామీ కూలీలతో పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని గోవర్ధన్ సింగ్ అన్నారు. మీరు నాపై చూపిన ప్రేమాను రాగాలు ఎప్పటికీ మర్చిపోలేనని నన్ను ఇంతగా ఆదరించిన మీకు ప్రాత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మీకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఎపిఒ గోవర్ధన్ సింగ్ కృషి వల్లనే ఉపాధిహామీలో రాష్ట్ర స్థాయిలో డబ్బా గ్రామపంచాయితి మొదటి వరుసలో నిలిచిందని ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి అన్నారు. అనంతరం డబ్బా గ్రామ ఉపాధిహామీ కూలీలు అందరు కలిసి



పనిప్రదేశంలో పదవి విరమణ పొందిన ఎపీఒ ను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపకాలు ఫోటో ఫ్రేమ్ రూపంలో బహుమతిగా బహూకరించారు. ఈసందర్భంగా పదవి విరమణ పొందిన గోవర్ధన్ సింగ్ తో పాటు డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ఎలంటి జీత భత్యాలు లేకుండా ఎపిఒ గోవర్ధన్ సింగ్ సహకారంతో మెట్లుగా కూలీలకు పని కలిపిస్తూ ముందుకు సాగుతున్న దోంగ్రి సంతోష్ ను, గుర్లే అశోక్ ను ఎస్ ఆర్ ఎస్ ధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాధవ్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, టి.ఏ భీంరావ్, సీనియర్ మేట్ డోంగ్రి సంతోష్, నాయకులు జుమిడి సాగర్, వరప్రసాద్, మేట్లు అశోక్, నాగరాజు, శ్రీశైలం, కొంపరి రాకేష్, సాయి శ్రీవర్ధన్, గ్రామ పెద్దలు డోంగ్రి దామాజి, జుమిడి తుల్సిరాం,పురం తిరుపతి, మహిళలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# ప్రారంభించాలని రైతుల రాస్తారోకో

**జన్నారం,ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం ఇంధన్‌పల్లిలో రహదారిపై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తూ, రాస్తారోకో చేశారు. శనివారం రాత్రి కురిసిన వర్షంతో వరి ధాన్యం కల్లాల్లో తడిసి ముద్దయ్యాయని వెంటనే వాటిని సైతం తూకం చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు వెళు తున్న ఆదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ రైతులకు మద్దతుగా రాస్తారోకోలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రాథోడ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన



ధాన్యాన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తూకం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఇరువైపుల వెళ్లే అన్ని రకాల వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎస్సై రాజ వర్ధన్లు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి రాస్తారోకోను విరమింపజేశారు.

## మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే
# కఠిన చర్యలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని ఖానాపూర్ సిఐ అజయ్ హెచ్చరించారు. పట్టణంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా,మైనర్లు నడుపుతున్న ద్విచక్ర వాహనలను స్వాధీనం చేసుకునీ,మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులను పట్టణ పోలీస్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నడపమని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపైనా, వాహన యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఎవరైనా మైనర్లు వాహనాలను నడుపుతుంటే జరిమానాతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇందులో ఖానాపూర్ ఇంచార్జి ఎస్సై శ్రావణి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# తాగు నీటి కోసం తండ్లాట...!

## - వేసవిలో తాగునీటి కష్టాలు
## - మా త్రాగునీటి చేతి బోర్ పంపును బాగు చేయండి - ఆదివాసులు

**చింతలమానేపల్లి,సూర్యమేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో గల ఎస్టి కాలనీలో భీమదేవర ఆవరణలో ఉన్న చేతి పంపు చెడిపోయి ఏళ్లు గడుస్తున్నాయి. గత సంవత్సరాలలో పరిపాలించిన గ్రామ సర్పంచులకు, గత గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా బాగు చేయలేదు. చెడిపోయినా చేతి పంపును ఒక్కరు కాకుండా ఇద్దరూ కలిసి ఎన్నిసార్లు ప్రయత్నించిన నీళ్లు రాక నానా ఇబ్బందులకు గురవుతున్నము. ఒక్కొక్కసారి బిందెలు, క్యాన్లను పట్టుకొని గంటలు గంటలు అక్కడే కూర్చొని ఉండవలసి వస్తుంది. మా చేతులు నొప్పి పెడుతున్నాయే తప్ప అధికారులకు మాత్రం చెవినా పట్టడం లేదు. మా చేతి పంపు చెడి పోవడానికి గల కారణాలు ఏంటో అధికారులు తెలుసుకొని బాగు చేయించకపోతే మా పరిస్థితి ఎండాకాలం వచ్చిందంటే చాలు త్రాగడానికి నీళ్లు లేక చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని (ఆదివాసి గిరిజనులు) ఎస్టీ కాలనివాసులు వాపోయారు. ఎండ తీవ్రతలు మరింత పెరగడంతో త్రాగడానికి సరైన నీళ్లు లేక మా ఎస్టి కాలనీ వాసుల పరిస్థితి ఇబ్బందిగా ఉంది. గ్రామపంచాయతీ అధికారులు, మండలాధికారులు స్పందించి ఈ చెడిపోయిన చేతిపంపును బాగు చేయించాలని ఎస్టి కాలనీవాసులు కోరుచున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కొరకు సర్వే

**సారంగాపూర్ ఏప్రిల్ 28 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని నాగపూర్,రవీందర్ నగర్ గ్రామ పంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని మొదటి విడతలో



మంజూరైన లబ్ధిదారుల ఎంపిక కొరకు సర్వే నిర్వహించినట్లు ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారి ఆర్అండ్ బి,ఏఈ,ఆంజనేయులు తెలిపారు.ఎంపికైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పలు అంశాలను పరిశీలించినట్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని అర్హతలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు కొంతంహర్షవర్ధన్,గోపికృష్ణలు ఉన్నారు.

# గులాబీ జెండాతోనే తెలంగాణకు భరోసా

## - భూక్యా జాన్సన్ నాయక్



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంతో పాటు మండలములోనీ పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు వరంగల్ ఎక్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోస్సవ సభకు భారీగా తరలి వెళ్లారు. ఖానాపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి భారీ ర్యాలీగా సభకు బయలుదేరారు. అలాగే గ్రామాల్లోని బిఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసి సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గులాబి జెండాతోనే తెలంగాణకు భరోసా అని, రానున్న రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని వారు తెలిపారు.

# మాటేగాం గ్రామంలో టోల్ ప్లాజా ఉందా...లేదా?

## -ప్రమాదకరంగా మారిన టోల్ ప్లాజా రేకుల షెడ్డు... స్పీడ్ బ్రేకర్లు

**భైంసా రూరల్,ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామం వద్ద గల టోల్ ప్లాజా పైన ఉన్న



రేకుల షెడ్డు గాలి వానలకు,ఈదురు గాలులకు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది.గమనించిన నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ గాలికి ఊడిపోయిన రేకుల షెడ్డు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులపై పడే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన టోల్ ప్లాజా రేకుల షెడ్డును,స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

# కవ్వాల్ అడవుల్లో పర్యటించిన ఆర్డీవో దంపతులు

**జన్నారం, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం అటవీ రేంజ్ లో ఆదివారం మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు తో పాటు కుటుంబ సభ్యులు సఫారీలో పర్యటించారు. గొండు గూడా గేటు నుంచి సఫారీలో బైసన్ కుంట, గొండు గూడా బేస్ క్యాంపు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. సఫారీలో వెళ్తున్నప్పుడు కనిపించిన జంతువులను తమ కేమరాల్లో బంధించుకున్నారు. అడవి అందాలను చూసి ఆర్డిఓ శ్రీనివాసరావు పులకించి పోయారు. ఆయన వెంట స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఆర్ఐ భానుచందర్లు ఉన్నారు.



# రక్త దానం చేసి మానవత్వం చాటుకున్న తరుణ్

## -అభినందించిన హమారా సహారా యూత్ భైంసా టీమ్

**భైంసా టౌన్,ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ శనివారం రుక్మిణి అనే మహిళకి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా డాక్టర్ కాశీనాథ్ హమారా సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్




కు,భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజిత్ కాషిఫ్ కు సమాచారం అందించారు.విషయం తెలుసుకొని ఎల్లవేళలా రక్తదానానికి సిద్ధంగా ఉండే తరుణ్ జీవన్ దాన్ బ్లడ్ బ్యాంక్‌కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసి మానవత్వం చాటుకున్నాడు.సమయం సందర్భం చూడకుండా తన అవసరం అని తెలిసిన వెంటనే వచ్చి రక్తదానం చేసిన తరుణ్ ని డాక్టర్ కాశీనాథ్,హమారా సహారా యూత్ సభ్యులు అభినందించారు.ఇలానే ప్రతి ఒక్కరు మూడు నెలలకి ఒకసారి రక్త దానం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హమారా సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయ్యుబ్ అహ్మద్,భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజిద్ కషిఫ్,పేషంట్ కుటుంబ సభ్యులు, బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి-ఎస్సై

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆస్ఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఆదివారం యువకులకు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు.

# స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## - సంస్థ సబ్యుడు దుర్గం మల్లయ్య

**వాంకిడి ఏప్రిల్ 27సూర్య మేజర్ న్యూస్**

యువతీ, యువకులు తమ భవిష్యత్‌కు స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రూడ్సెట్) సబ్యుడు దుర్గం మల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వాంకిడి మండలంలోని ధాబా గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఉట్నూరు కేంద్రంగా నేటి నుండి మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, హౌస్ వైరింగ్, టూ వీలర్ రిపేరింగ్,సెల్ ఫోన్ రిపేరింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మే 10వ తేదీ లోపు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 10వ తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలు తీసుకొని ఉట్నూర్లోని కేబీ కాంప్లెక్స్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.30 రోజుల శిక్షణ కాలంలో ఉచిత భోజనం,వసతి,యూనిఫారమ్ అందించడమే కాక,శిక్షణ పూర్తి చేసిన అనంతరం ధ్రువీకరణ పత్రం, టూల్ కిట్,బస్‌టికెట్ చార్జీలు కూడా మంజూరు చేస్తారు. మరిన్నివివరాలకు 8096093085, 9949412159నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.




# అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం

## - సిఐ డి. సాయినాథ్

**బేల, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఎక్కడ ఎలాంటి అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవాలన్న ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, ఆధ్వర్యంలో జైనథ్ సిఐ డి. సాయినాథ్, బేల ఏఎస్సై జీవన్, పోలీస్ సిబ్బంది కలిసి శనివారం రాత్రి బేల మండలలోని కంగార్పూర్ పెనుగంగ నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు కంగార్పూర్ నుండి నార్నూర్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్ టిఎస్02యూఏ 7521 ను సీజ్ చేసి టిప్పర్ ఓనర్ కృష్ణ, మరియు డ్రైవర్ బాను దాస్ లపై ఇసుక దొంగతనం పలు కేసులు నమోదు చేశామని జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపారు. అక్రమ దందాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదంమోపుతున్నట్లు సిఐ పేర్కొన్నారు ఇలాంటి కార్యకలాపాలు ఎవరు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఏప్రిల్ 29న డీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశం

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్.**



ఈనెల 29 నిర్మల్ జిల్లా కేంద్రంలో డీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆదివారం తెలిపారు. ఖానాపూర్, నియోజకవర్గఎమ్మెల్యే,మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, లైబ్రరీ చైర్మన్, పార్టీ యువజన,మహిళ, రైతు, విద్యార్థి విభాగం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు,పీసీసీ సభ్యులు, సేవాదళ్ అధ్యక్షులు, ఆయా పట్టణ, మండలాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు సమావేశానికి హాజరు కావాలని కోరారు. స్థానిక మంజులాపూర్ రోడ్ లోని మారుతి ఇన్ హొటల్ లోని ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్ లు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

# కలమడుగులో షార్ట్ సర్క్యూట్ తో మొబైల్ షాపు దగ్ధం : 16 లక్షలు నష్టం

**జన్నారం, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం కలమడుగులో శనివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అయ్యోరు మల్లేష్ కు చెందిన మొబైల్ రిపేర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. అందులో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. వీటి విలువ 16 లక్షలు ఉన్నట్లు షాపు యజమాని మల్లేష్ తెలిపారు. ఆదివారం ఉదయం రెవెన్యూ ఇన్స్ పేక్టర్ భానుచందర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేశారు.

# అదిలాబాదు వాసికి డాక్టరేట్

**ఆదిలాబాద్,ఏప్రిల్27,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాదు పట్టణంలో రిక్షాకాలనీకి చెందిన యన్. నరేందర్ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఒక వైపు వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూనే యంఏ. ఇంగ్లీష్,యంఏ. పోలిటికల్ సైన్స్ పూర్తి చేసి, ఒక ప్రక్క విద్యార్థి బీఈడీ కళాశాలలో పని చేసిన అనుభవంతో కళింగ యూనివర్సిటీలో "విద్యారంగంలో మాధ్యమిక పాఠశాల విద్యార్థుల స్థాయిలో ఆందోళన - మానసిక ప్రభావం " అనే అంశం పై రీసెర్చ్ చేసి విద్యారంగం పై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేయడం జరిగింది.ప్రస్తుతం విద్యార్థి బిఈడీ కళాశాలలో అధ్యాపకునిగా పని చేయడం జరుగుతుంది.డాక్టరేట్ పొందిన యన్.నరేందర్‌ని బంధువులు,మిత్రులు,శ్రేయోభిలాషులు,కళాశాల యాజమాన్యం ఆదివారం అభినందించడం జరిగింది.



## మహాత్మా జ్యోతిరావు పూలే
# అవార్డు అందుకున్న బత్తుల సరిత

**మందమర్రి, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్.**

సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తూ, సేవ కార్యకర్తల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన సామాజిక కార్యకర్త మందమర్రి పట్టణానికి చెందిన బత్తుల సరిత మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ -2025 అవార్డును అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ చేతుల మీదుగా సరిత అవార్డును అందుకున్నారు. సాయం చేసే చేతులు మిన్న అంటూ సామాజిక సేవా రంగంలో సరిత చేసిన విశేష సేవలకు గాను ఈ అవార్డును అందజేశారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా వాలేగాం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ

**భైంసా రూరల్,ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామంలో కాశ్మీర్‌లోని పహల్గాంలో



ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ వెంటనే ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాయిదా పడుతున్న డిగ్రీ పరీక్షలు
## -డిగ్రీ పాస్ అయితే గాని ప్రొఫెషనల్ కోర్సులలో అడ్మిషన్ తీసుకోలేని దుస్థితి

**భైంసా రూరల్,ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కొనసాగవలసిన 1,2,3,4,5,6వ సెమిస్టర్ పరీక్షలు పలుమార్లు వాయిదా పడుతూ డిగ్రీ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా పరీక్షల నిర్వహణకు మొగ్గు చూపకపోవడం,ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ లేకపోవడం పరీక్షల వాయిదాకు కారణమవుతున్నాయి.ఈ విషయమై పలుమార్లు కళాశాలల యజమాన్యాలు కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు ఫీజు రియంబర్స్మెంట్ లభించకపోవడం వల్ల పడుతున్న అవస్థలను తెలియజేసినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదంటూ కళాశాల యాజమాన్యాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వం స్పందించక,ప్రైవేటు కళాశాలలు పరీక్షల నిర్వహణకు మక్కువ చూపకపోవడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది.ఇకనైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల డిగ్రీ పరీక్షలను సకాలంలో పూర్తయ్యేటట్లు చేసి వారు ఉన్నత చదువులలో ప్రవేశం పొందేవిధంగా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్
## - జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్..జిల్లాలో పట్టుబడిన 296 మంది మైనర్లు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**నిర్మల్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్.**

మోటార్ వాహన చట్ట ప్రకారం వాహన యజమాని బాధ్యత వహించాలి, తల్లి దండ్రులు ఇట్టి విషయం గ్రహించాలని జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో మైనర్ డ్రైవింగ్‌లపై తనిఖీలు నిర్వహించటం జరిగింది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో సుమారుగా 100 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు,సుమారుగా 100 వాహనాలు ,మైనర్లు వారి తల్లిదండ్రులు కలుపుకొని 296 మందికి అవినాష్ కుమార్ ఏ.ఎస్పీ భైంసా , రాజేష్ మీన, ఏ.ఎస్పీ నిర్మల్ స్వయంగా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. మంగళ వారం రెండవ విడత జిల్లా ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని అన్నారు.

పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అని వాహన యజమానులు బాధ్యత వహించాలని, ఇట్టి విషయం తల్లిదండ్రులు గ్రహించాలని అని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల తెలియజేసారు.మైనర్స్‌కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై వాహన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. గత కొద్ది రోజులుగా మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడుతున్నారు,పట్టుబడ్డ వారికి జరిమానాలు విధిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము అన్నారు, కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడతారు. అలాగే ఇతరులకు ప్రమాదాన్ని కలగజేస్తారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని ఎస్పీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.రోడ్డు భద్రత చర్యలు ప్రతిఒక్కరూ పాటించాలి అని కోరారు. యువత అడ్డగోలుగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దుఃఖం కెలిగించవద్దు అని కోరారు. పోలీసు జరిమానాలు విధించడం భద్రత చర్యల్లో భాగమని,మార్పుకోసమే అని తెలిపినారు.వాహనదారులు నిభందనలు ఉల్లంఘించి ఒక సారి జరిమానా కు గురైతే మళ్ళీ అలాంటి తప్పులు చేయవద్దు అని కోరారు.

**Minor Driving Cases Report 27-04-2025**

| Sl. No. | Name of the PS | How many persons counseling | Type of Vehicles | Counsling officer Rank |
|---|---|---|---|---|
| 1 | Bhainsa TN | 86 | 10-Bikes | ASP (Bhainsa)&CI (bhainsa town) |
| 2 | Bhainsa Rural | 10 | 2 Bikes ,2 tractors | SI |
| 3 | Kubeer | 8 | 3-Bikes | SI |
| 4 | Kuntala | 12 | 6-Bikes | SI |
| 5 | Basara | 16 | 5-Bikes | ASI |
| 6 | Lokeshwaram | 18 | 7-Bikes | SI |
| 7 | Mudhole | 12 | 4-Bikes | SI |
| 8 | Tanoor | 12 | 5-Bikes,1-Scooty | CI |
| 9 | Nirmal (T) | 23 | 10-Bikes | ASP (Nirmal)&CI (Nirmal town) |
| 10 | Dasturabad | 8 | 4-Bikes | SI |
| 11 | Kadam | 10 | 4-Bikes | SI |
| 12 | Khanapur | 15 | 6-Bikes | CI |
| 13 | Pembi | 3 | 1-BIKE | SI |
| 14 | Dilawarpur | 6 | 3-Bikes | SI |
| 15 | Narsapur | 6 | 3-Bikes | SI |
| 16 | Nirmal (R) | 10 | 5-Bikes | SI |
| 17 | Sarangapur | 17 | 7-BIKES | SI |
| 18 | Laxmanchanda | 12 | 6-Bikes | SI |
| 19 | Mamda | 4 | 2-Bikes | ASI |
| 20 | Soan | 8 | 4-Bikes | CI |
| | TOTAL | 296 | 100 | |









## ముగిసిన మహేష్ మెమోరియల్ క్రికెట్ పోటీలు
## - విజేతగా బ్రదర్స్ ఎలెవన్ జట్టు
## - రన్నర్స్ గా కాసిపేట స్ట్రైకర్స్.



**బెల్లంపల్లి, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్:**

స్టిల్ ఫోటోగ్రాఫర్ ఆడిచర్ల మహేష్ స్మారకబెల్లంపలి నియోజక వర్గ స్థాయి సీజన్ -1 క్రికెట్ పో టీల విజేతగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బ్రదర్స్ ఎలెవన్ జట్టు నిలిచింది. రన్నర్స్ గా కాసిపేట కు చెందిన స్ట్రైకర్స్ నిలిచింది. ఆదివారం రాత్రి పట్టణం లోని తిలక్ క్రీడా మైదానం లో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవానికి బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. దేవయ్య ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతకు రూ,, 30 వేల చెక్కును సీఐ అందజేశారు. రన్నర్స్ కు కాంగ్రెస్ సీనియర్ నేత దెబ్బటీ రమేష్ ట్రోఫీ అందజేశారు. బెల్లంపల్లి పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని సీఐ అన్నారు. మహేష్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించి ఆయనను స్మరించుకోవడం ఆయన పేరున క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నల్లుల సంగీత,క్రికెట్ పోటీల ఆర్గనైజర్స్ అడిచర్ల హరీష్, అడిచర్ల శివ, సుద్దాల వంశీ కృష్ణ పెద్ద సంఖ్యలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా ప్రజావాణి వాయిదా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 27,,సూర్య మేజర్ న్యూస్**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలు క్రమంగా ఈ నెల 30 వరకు కొనసాగనుండడంతో సోమవారం యాపాలె గూడ, తాంశీలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్న దృష్ట్యా రేపటి సోమవారం ఈ నెల 21 న జరగాల్సిన ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ,,,,,మున్సిపల్ కమిషనర్ సివిఎన్,రాజు

**ఆదిలాబాద్ ఏప్రిల్ 27,సూర్య మేజర్ న్యూస్ :**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందిరమ్మ కమిటీ లబ్ధిదారులను సిఫారసు చేసినప్పటికీనీ గెజిటెడ్ సూపర్వైజరీ అధికారులు ఫీల్డ్ కి వెళ్ళి అన్ని విధాలుగా పరిశీలించి పూరెస్ట్ పూర్ ను మాత్రమే రికమండ్ చేయడం జరుగుతుంది. ఇందిరమ్మ కమిటీ వారు సిఫారసు చేసినప్పటికిని అనర్హులు ఉంటే వారిని తొలగించి అర్హులను మాత్రమే ఎంపిక చెయడం జరుగుతుంది. ఎవరైనా ఇట్టి ఎంపిక లో డబ్బులు అడిగిన యెడల మాకు తెలియజేయగలరు. ఇందిరమ్మ కమిటీ లపై ఇలాంటి ఆరోపణలు వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## పల్లెల్లో పర్య టిస్తున్న కాంగ్రెస్ నాయకుడు

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా నాయకులము అనే ముసుగులు ఉండే దళారులను నమ్మొద్దు.. ఇది ప్రజా ప్రభుత్వం పథకాలన్నీ అర్హులైన వారికే ప్రజా ఆవేదన పై పల్లె నిద్రలో భాగంగా చింతలమనేపెల్లి మండల కోయపెల్లి గ్రామములో బస చేసి ఆదివారం గిరి గ్రామాలు అయిన కోయపల్లి, నాగపల్లి, సోమిని, తలాయి, పాపన్నపేట, కమ్మర్గాం గ్రామాలలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నాయకులు అనే ముసుగులో ఎంతోమంది దళారులు పేద ప్రజానికానికి మాయమాటలు చెప్పుతూ డబ్బులు దండుకునే ప్రయత్నంలో ఉంటారంటూ ఈ ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషిచేస్తాను అంటూ, మరి ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి గ్రామస్థుడు అప్రమత్తంగా ఉండాలంటూ గ్రామస్తులు అందరూ ఏకమై నిరుపేదలైన వారికి అర్హులైన వారికి ముందుగా అందేలా తమ వంతుగా కృషి చేసుకోవాలంటూ, ఎలాంటి తప్పిదాలు జరిగినా వెంటనే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాల్సిందిగా, ఎవరు దళారూలను నమ్మి మోసపోవద్దని అన్నారు.



